ప్రకాశం జిల్లా తేది:03.02.2025

✳ రాచర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు

✳ పోలీస్ స్టేషన్లోని నిర్వహించే పలు రికార్డులు పరిశీలన..... నమోదైన కేసులపై ఆరా

✳ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలి

✳ చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలి

✳ అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

సిబ్బంది సంక్షేమాన్ని చూడడంలో స్థాయి భేదం అడ్డు కాదని నిరూపించారు ప్రకాశం జిల్లా ఎస్పీ గారు

రాచర్ల పోలీస్ స్టేషన్ ను సోమవారం ఉదయం 6 గంటలకు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అనంతరం స్టేషన్లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్సై ఎస్పీ గారికి వివరించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మమేకమై ఫిర్యాదు దారుల పట్ల జవాబుదారీతనం వహించాలని వారి సమస్యల పై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎటువంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. దొంగతనాలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట గస్తీ ఏర్పాటు చేయాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని, రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. గుడ్ టచ్ & బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్/కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడినవారు వెంటనే 1930కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అందరితో కలిసి కూర్చుని తేనీరు సేవిస్తూ విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నది, కుటుంబ నేపథ్యం అనారోగ్య సమస్యలు ఏదైనా ఉన్నది అడిగి తెలుసుకున్నారు.

అంతేకాక వారందరితో కలిసి ఒక జిల్లా ఎస్పీ గారి లా కాకుండా తోటి సహచరునిల కూర్చొని వారితో మాట్లాడటంతో సిబ్బంది అందరూ ఎంతో ఆనందం వ్యక్తపరిచారు.

జిల్లా ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, గిద్దలూరు అర్బన్ సిఐ రామకోటయ్య, రూరల్ సీఐ రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు మరియు సిబ్బంది ఉన్నారు.
















